క్లుప్తంగా

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు



సర్టిఫికెట్లను అందజేస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

గూడూరురూరల్: చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని గూడూరు ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధి తిలక్‌నగర్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్నాతకోత్సవం గురువారం జరిగింది. ఆర్డీఓ కిరణ్‌కుమార్ హాజరయ్యారు. డీఎల్‌టీసీ, ఐటీఐలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్డీఓ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అతిథులు కె.వి.ఎస్.ప్రసాద్‌రావు, పళని మురుగన్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక



బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం

చిల్లకూరు: ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో జిల్లా స్థాయిలో జరిగిన స్కిప్పింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల హెచ్‌ఎం మధుకర్ గురువారం అభినందించారు. వల్లిపేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్‌కే అఫ్రిన్, ఎస్‌కే షాను అండర్–14 విభాగంలో కావలిలో జరిగిన స్కిప్పింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు అందజేసి ఉపాధ్యాయులు అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ పాల్గొన్నారు.

అధికార పునరుద్ధరణపై శిక్షణ



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

పెళ్లకూరు: స్థానిక స్త్రీశక్తి భవనంలో గురువారం మండల సమాఖ్య కార్యదర్శి పావని అధ్యక్షతన గ్రామ అధికార పునరుద్ధరణ (వీపీఆర్‌పీ)పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్‌బాబు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో వీపీఆర్‌పీపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏపీఎం మునిరాజయ్య, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

రాపూరులో కలశాల ప్రదర్శన



ర్యాలీగా ప్రదర్శిస్తున్న అమృత కలశాలు

రాపూరు: ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండల అధికారుల ఆధ్వర్యంలో నాభూమి నాదేశం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని 21 పంచాయతీల్లో సేకరించిన అమృత కలశాలు, మట్టిని పట్టణంలో ర్యాలీగా నిర్వహించి ఢిల్లీకి పంపుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సలహాలు పాటిస్తే అధిగ దిగుబడులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

సూళ్లూరుపేట రూరల్: రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ ఏడీఏ అనిత తెలిపారు. విత్తో పద్ధతి ద్వారా నారు మడులను వేసిన నారును గురువారం ఆమె పరిశీలించారు. నాదేండ్లవారి కండ్రిగలో బెంగాలి కూలీలు నాటే విధానాన్ని పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు.

విజయవంతం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న సభ్యులు

చిల్లకూరు: స్థానిక ఎస్సీ కాలనీలో ఈనెల 31న నిర్వహించనున్న జెండా ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ కమిటీ సభ్యులు కోరారు. చిల్లకూరులోని అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు కరపత్రాలను విడుదల చేశారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న తహసీల్దార్, బ్యాంక్ మేనేజర్

డక్కిలి: మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తహసీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డక్కిలి ఏపీజీబీ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవి, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మీసౌమ్య పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి లక్ష్యం



వాకాడు: కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



సిద్ధవరంలో ఆరోగ్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

వాకాడు: రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని కల్లూరు గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మందుల కిట్‌లను అందజేశారు. ఎంపీడీఓ తోట గోపీనాథ్, వాకాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, నేతలు పెళ్లూరు కోటేశ్వరరెడ్డి, రాయిపు రవీంద్ర, భాస్కర్ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: సిద్ధవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నేతలు, అధికారులు ప్రారంభించారు. వైద్యులు సూర్య ధర్మేంద్ర, ప్రమీలాదేవి, ఎంపీడీఓ అప్పాజీ, తహసీల్దార్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.దయాకర్‌రెడ్డి వ్యవసాయ సలహామండలి చైర్మన్ రవీంద్రారెడ్డి, తిరుపతి పార్లమెంటు కమిటీ సభ్యులు చెంచురామిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, మధురెడ్డి పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: మాచవరం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఎంపీడీఓ రజనీకాంత్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, మండల కన్వీనర్ హరనాథరెడ్డి, సర్పంచ్‌లు మౌనికారెడ్డి, కనకదుర్గారమణి, గోపాలయ్య, సుజాత, ఎంపీటీసీలు సంధ్య, శేఖర్, ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారామిరెడ్డి, నేతలు డి.మధుసూదన్‌రెడ్డి, ఎద్దు పెంచలయ్య, మధుసూదన్‌రెడ్డి, రామచంద్రరాజు, పంచాయతీ కార్యదర్శి మస్తానయ్య, ఎస్.మహేంద్ర పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: ఏకొల్లు గ్రామ సచివాలయం పరిధిలోని కుప్పారెడ్డిపాళెం, పాళెంపాడు, ఏకొల్లు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట రూరల్: మంగళంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు ఐ.రమణయ్య, శ్రీనివాసులు, యామిని, మధులేఖ వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆర్డీఓ చంద్రముని, తహసీల్దార్ కె.రవికుమార్, ఎంపీడీఓ ప్రమీలారాణి, సర్పంచ్ రుక్మిణి, నేతలు వడెం సుధాకర్ పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: లింగసముద్రం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వరప్రసాద్‌రాజు, వైద్యులు జనార్దన్, చరిష్మా, శాంతి, గురవయ్య, ఏఓ పురుషోత్తం శివకుమార్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



మాచవరంలో..

చిల్లకూరులో..

చిల్లకూరు: ఉడతావారిపాళెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక వైద్యులు ద్వారా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి అనంతరం మందు కిట్లను పంపిణీ చేశారు.



నాయుడుపేటలో..

కార్యక్రమంలో సర్పంచ్ పి.విజయమ్మ, జెడ్పీటీసీ ఎం. శీనయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు,, ఎంపీడీఓ నిర్మలాదేవి, ఐసీడీఎస్ ఏసీడీపీఓ జ్యోతికిరణ్, రైతు సలహా మండలి అధ్యక్షుడు ఓ. బాలక్రిష్ణారెడ్డి, ఈఓపీఆర్డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్‌నాయుడు, రాజా, చంద్రశేఖర్, రమణయ్య పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: జంగాలపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు శివకృష్ణారెడ్డి, రెడ్డిప్రసాద్, శ్రీతేజ, మహ్మద్ లియాజ, ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్ పాలూరు ప్రమీల పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: జువ్వలపాళెం సచివాలయం వద్ద గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని అధికారులు, నేతలు ప్రారంభించారు. ఆయుష్మాన్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు, వైఎస్సార్ కంటి వెలుగుకు సంబంధించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ హనుమంతరావు, స్పెషలిస్ట్ వైద్యులు లియోనా, ప్రణవి, వైద్యులు శంకరయ్య, హాఫీస్ వైద్యపరీక్షలు చేశారు. కమిషనర్ శ్రీనివాసరావు, తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ శివప్రసాద్, ఎంపీపీ ధనలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ కె.దీపిక, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎన్‌సీఆర్, కే జయరామయ్య, సర్పంచ్ రమణయ్య పాల్గొన్నారు.



కుప్పారెడ్డిపాళెంలో..



మంగళంపాడులో కిట్లు అందజేసున్న ఆర్డీఓ



లింగసముద్రంలో..



చిల్లకూరు: కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్



జంగాలపల్లిలో..

జిల్లా ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు చర్యలు

– ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని జిల్లా స్థాయిగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరులోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం ఆస్పత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాలకు సంబంధించి ప్రధాన ఆస్పత్రిగా గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఉందన్నారు. జిల్లా స్థాయి ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేశామన్నారు. నిర్మాణానికి అడిగిన వెంటనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.22 కోట్లు మంజూరు చేశారన్నారు. త్వరలోనే నిర్మాణాలు పూర్తిచేసి ఆస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అనంతరం నిర్మాణ పనులు, ఆక్సిజన్ ప్లాంట్, వసతులను పరిశీలించారు. ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోడూరు కల్పలత పాల్గొన్నారు.



ఆక్సిజన్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గార్లపాటి సాహితీ పురస్కారాల ప్రదానం



ఆచార్య సర్వోత్తమరావును సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: తెలుగు సాహిత్యానికి విశేష కృషి చేసిన పలువురు కవులు, రచయితలను పురస్కారాలతో సత్కరించి ప్రోత్సహించడం గొప్ప విషయమని స్విమ్స్ వర్సిటీ వీసీ డాక్టర్ ఆర్‌వీ.కుమార్ తెలిపారు. విశ్వశ్రీ సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు గార్లపాటి దామోదరనాయుడు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం గార్లపాటి సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం గురువారం రాస్ భవన్‌లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా ప్రవీణుడు, సాహితీ అభిలాషి గార్లపాటి దామోదరం ప్రతి ఏటా ఐదుగురు సాహితీవేత్తలకు సాహితీ పురస్కారాలు, ఇద్దరు రైతులకు ఏనుగు అంకమనాయుడు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రైతు పురస్కారాలు ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. ఆచార్య గల్లా చలపతి జ్ఞాపకార్థం కంపల్లె రవిచంద్రన్, ఆచార్య కోసూరి దామోదర నాయుడు సంయుక్తంగా ఆచార్య సర్వోత్తమరావు, ఆచార్య జక్కంపూడి మునిరత్నంకు పురస్కారాలు అందజేసి సత్కరించారు. అలాగే గార్లపాటి దామోదరనాయుడు తాత, తల్లి, తండ్రి పేరిట డాక్టర్ నెమిలేటి కిట్టన్న, డాక్టర్ మాలేపట్టు పురుషోత్తమాచారి, ఎంఆర్.అరుణకుమారిని సాహితీ పురస్కారాలతో సత్కరించారు. ఏనుగు అంకమనాయుడు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పసల హరికృష్ణారెడ్డి, సురేష్‌రెడ్డికి రైతు పురస్కారాలు ప్రదానం చేశారు. అనంతరం ఆచార్య సర్వోత్తమరావు రాసిన విభూతి యోగం, డాక్టర్ చిన్నాపుల వెంకట రాజారెడ్డి రాసిన వేంకటేశ్వర ద్విశతి పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖా .దిపతి రాజేశ్వరమ్మ పురస్కార గ్రహీతలందరికీ అధ్యయన శాఖ తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, భారతీయ విద్యాభవన్ సత్యనారాయణ, విశ్వశ్రీ సాహితీ సామాఖ్య ప్రతినిధులు ఆకుల మల్లేశ్వరరావు, శతావధాని ఆముదాల మురళి, డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, సాహితీ కురవృద్ధులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి, విశ్రాంత ఆచార్యులు దామోదర నాయుడు, మునిరత్నం పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

నాయుడుపేట: కంటిచూపు విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కంటి వైద్య నిపుణులు, రోటరి క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్న పాఠశాలలో గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కంటిచూపు విషయమై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్‌కు చెందిన పి. జయరాజగోపాల్, ఎస్.రామమోహన్, సుబ్రహ్మణ్యం, పి.హరిబాబు, శంకర్‌లాల్, హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న రోటరీ క్లబ్ నిర్వాహకులు

అభివృద్ధిని కంప్యూటీకరణ చేయాలి

చిట్టమూరు: మండలంలోని పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులను కంప్యూటరీకరణ చేయాలని ఎంపీడీఓ షాలెట్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 23 శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మనోహర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నేడు జగనన్న సురక్ష

పెళ్లకూరు: మండలంలోని బంగారంపేట గ్రామం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు గురువారం స్థానిక ఎంపీడీఓ సురేష్‌బాబు తెలిపారు. ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మెట్టులో..

చిట్టమూరు: మెట్టు సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష జరుగుతుందని ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్ గురువారం తెలిపారు. ప్రజలు అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌కు తరలిరండి

చిల్లకూరు: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని వీఆర్‌సీ మైదానంలో నేటి నుంచి 15 వరకు నిర్వహించే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రజలు సందర్శించి మత్స్యకారులకు అండగా నిలవాలని మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు గురువారం కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్–2ను మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు మేకల వెంకయ్య, పరిమళ్ల వాసు, లక్ష్మీనారాయణ, యానాదయ్య కోరారు.

సలాం సైనికా సినిమా లాంచింగ్

వెంకటగిరిరూరల్: చిగురుపాటి క్రియేషన్స్‌పై నూతనంగా నిర్మిస్తున్న సలాం సైనిక సినిమా షూటింగ్ ప్రారంభోత్సవాన్ని పట్టణంలో గురువారం ప్రారంభించారు. ఇందుకు సంబంధించి ప్రముఖ న్యాయవాది ఎల్. కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు సినిమా షూటింగ్‌కు సంబంధించి కార్యాలయాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ చిగురుపాటి సుబ్రమణ్యం మాట్లాడుతూ తమ బ్యానర్‌పై నెల్లూరు నెరజాన ఓ అందగత్తె ప్రేమకథ చిత్రం వెంకటగిరిలోనే షూటింగ్ చేశారన్నారు. దేశభక్తిని పెంపొందించే దిశగా సలాం సైనికా రెండో సినిమా ప్రారంభించపోతున్నామని ఈ మేరకు ఉత్సాహవంతులైన నటీనటులు తమ కార్యాలయంలో సంప్రదిస్తే సినిమా అవకాశాలు కల్పించనున్నట్లు తెలియజేశారు. నిర్వాహకులు జోసఫ్, చిగురుపాటి క్రియేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

15న ఉచిత కంటి శిబిరం

కోట: ఈనెల 15వ తేదీ ఆదివారం కోటమ్మ దేవస్థానం ప్రాంగణంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తారని ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కోటలో తెలిపారు. శ్రీవెంకటేశ్వర అరవింద్ ఐ హాస్పిటల్ తిరుపతి, మదురై వారి సహకారంతో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బడిఈడు పిల్లలను నమోదు చేయాలి



మాట్లాడుతున్న డీఈఓ శేఖర్

సూళ్లూరుపేట రూరల్: వంద శాతం బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సచివాలయ వెల్ఫేర్, విద్యా డిజిటల్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలకు జీఈఆర్ వంద శాతంపై అవగాహన కల్పించి సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ ప్రమిలారాణి, విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, శీనయ్య పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమం



బుక్‌లెట్‌ను పంపిణీ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

–నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో గడప గడపలో సంక్షేమ లబ్ధి చేకూరిందని, దీంతో అన్ని వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి మున్సిపాలిటీలోని 2వ వార్డు బంగారుపేటలో గురువారం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నేదురుమల్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ప్రతిఒక్కరూ సమష్టిగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, తూపాటి చెంచయ్య, విబ్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్లు సుబ్బారావు, నారాయణ, కల్యాణి, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, చిట్టేటి హరికృష్ణ, నేతలు మల్లికార్జున్, కృష్ణయ్య, నరసయ్య, కాటయ్య, సుబ్బారావు, గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర





ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ, భక్తుల కోలాహలం

డక్కిలి(బాలాయపల్లి): మండలంలోని నిడిగల్లు గ్రామంలో గురువారం పోలేరమ్మ జాతర ఘనంగా జరిగింది. రెండు రోజుల నుంచి గ్రామంలో జాతర జరుగుతుండగా గురువారం తెల్లవారుజామున అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయంలో కొలువు ఉంచారు. నిడిగల్లు జాతరకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

దసరాకు టిడ్కో గృహాల ప్రారంభం

వెంకటగిరిరూరల్: సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిష్టాత్మంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నిర్వహిస్తున్న సామూహిక గృహప్రవేశాల ప్రారంభోత్సవాన్ని వెంకటగిరి నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి లైవ్ కార్యక్రమాన్ని వీక్షించారు. నేదురుమల్లి మాట్లాడుతూ వెంకటగిరిలో దసరా కానుకగా టిడ్కో గృహాల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.



సీఎం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నేదురుమల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం



మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

డక్కిలి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సంగనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని సూచించారు. జగనన్న గోరుముద్దను పక్కాగా అమలు చేయాలని నిరావ్వహకులను ఆదేశించారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. హెచ్‌ఎం బాలాజి పాల్గొన్నారు.